Regd No. N. 45 / M. 3513

విడిప్రతి ౦-౧-౨

మాగ్రంథాలు
[illegible]
పుస్తకాలు అయిపోయినవి
[illegible]
గోలకొండ పత్రికాలయం.

గోలకొండపత్రిక

హిందువుల పండుగలు
[illegible]
ఇంతలో ఇదికూడా దొరకదు
మరల అచ్చుకాదు.
గోలకొండ పత్రికాలయం

102549 ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ [illegible] స్వభాను చైత్ర శు॥ ౧౩ (౧౮ ౪-౧౩౪౫) సోమవారము ● సంచిక ౭౪

ఆస్ట్రేలియాకు ఉత్తరమున

౨ లక్షల జపానుసేన

ఆస్ట్రేలియాపై పూర్వముకంటె

పెద్దపోటుకు ప్రయత్నము

[illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible]

ఏప్రిలు ౧౩, ౧౪ తేదుల విశేషములు

[illegible]

వేయి ఇంగువ లూటి

[illegible]

పట్టపగలు దారుణ హత్య

[illegible]

భాగతుసింగుగారికి భార్యయు ముగ్గురు పిల్లలు ను సిపాదవ కృష్ణయ్యయు [illegible] భాగస్వామిగ పటేలుగారు [illegible] ఉన్నారు. వారికి ఈమరణవార్త తెలుపబడినది.

ఇద్దరు తెల్లజాతి

[illegible]

[illegible]

కావలసినవాడు

స్వయంగా కోర్టులోకివచ్చి

లొంగుట

[illegible]

"సత్యమహ్నం [illegible] పెట్టినావు" [illegible]

(రాయ-ప్రె)

[illegible] విడుదల

[illegible]

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర చైత్ర శు॥ ౧౭ సోమవారము

చిన్న సంస్థానములను పెద్దవాటితో కలుపుట

బ్రిటిషు ఇండియాలో చిన్నసంస్థానములస్థితిమననిజాంరాష్ట్రములో జాగీర్లస్థితిలో పోల్చదగియుండును. చిన్న చిన్న ప్రదేశములు రాజ్యములుగ ఏర్పడినప్పుడు వాటి ఆదాయములు ప్రజాక్షేమపాలనావసరములకు చాలినంత కానివగుటచే అక్కడిప్రజలకు పెద్ద రాజ్యములలోలభ్యములగు మంచిఏర్పాటులు సులభములుకావు. దృష్టాంతముగా, పదిమంది పిల్లలు చదువుకొనుచుండు బడిని భరించుటకు ఎంతఖర్చు అవసరమో, ఆబడిలోచదివే ఒక్కబాలునికి అన్నిగంటలకాలము అక్కడనేర్పే విద్యలనన్నిటిని నేర్పించవలెనన్నను అంతే ఖర్చు తప్పదు. ఇదేవిధముగా ప్రజల ధన, ప్రాణ, సుఖములకు హింస జరుగకుండ వాటిని రక్షించుటకు అవసరములైన రక్షణవ్యవస్థలను, న్యాయపరిపాలనవ్యవస్థలను, విద్యావ్యాప్తికై బళ్ళ వ్యవస్థలను, ఆరోగ్యరక్షణకై పారిశుద్ధ్యవ్యవస్థలను రోగచికిత్సా వ్యవస్థలను, దూరప్రదేశములు సంబంధము కలిగించుటకు రోడ్లు మున్నగు ఏర్పాటులను చిన్న రాజ్యములు తమకువచ్చిన ఆదాయముతో సమగ్రముగ చేసికొనగలుగు స్థితిలో లేవు. అందువల్ల ఆచిన్న సంస్థానములలోని ప్రజలక్షేమ క్రమముగ వృద్ధి చెందినది. ఆచిన్న సంస్థానములు కొన్ని కొన్ని ఒక్కొక్కవర్గముగాచేసి, ఆవర్గమొక్కొక్కటి ఒక్కొక్క రాజ్యమువలె పరిపాలన సాగించవలెనను సూచన బహుకాలమునుండి చేయబడుచుండినది. కాని ఆసంస్థానాలు ఆవిధంగాకలిసి పనిచేయుటకు ఉత్సహించలేదు. గుడ కెప్రస్తు వైస్రాయిగారే ప్రజాక్షేమమునకై ఈసమస్యను పరిష్కరించుటకు పూనుకొనినారు. చిన్నచిన్న సంస్థానాలను వాటినానకొనియుండి, ఆర్థిక, రాజకీయవిషయములలో సమానలక్షణయుక్తములైన పెద్ద సంస్థానాలతో కలుపుటకై ఒకవ్యవస్థనునిర్ణయించి, దానిని సాధ్యమైనంతత్వరలో ఆచరణలో నుంచుటకై లెఫ్టినెంటుకల్నల్ ఎ. బి.ఎస్. యంగ్ అను రాజకీయాధికారిని ప్రత్యేకముగ నియోగించినట్లు క్రొత్తఢిల్లినుండి ఏప్రిలు ౧౨వ తేదినాటి ఒకప్రకటనలో తెలుపబడినది.

మన నిజాంరాష్ట్రములో జాగీరుల యందలిప్రజల అవస్థలనుగురించి ఇదివరలో ఈపత్రిక సంపాదకీయములందే కాక, ప్రత్యేకముగ అనుభవముగల వారలు వ్రాసిన వ్యాసములయందును అనేక పర్యాయములు చర్చజరిగి యున్నది. వానినివారించుటకు ఉపాయములను సూచింపబడి యున్నవి. మన ఆంధ్ర మహాసభయొక్క ఖమ్మం సమావేశము నుండియిదాక జాగీరుప్రజలకు పోలీసువారు [illegible] మునకు, [illegible] విషయములను, పారిశుధ్యపుఏర్పాటుల విషయమునను, సన్నుల విధింపు భారమువిషయమునను తగల కష్టములు, సంకటములు ఆసభలలో మొఱపెట్టు కొనబడుచున్నవి... ఆసభలలో ఒక్కొక్కదానిలో జాగీర్లకుగల పోలీసు అధికారములు తొలగించవలెననియు,అక్కడివిద్యాప్రధాన వ్యవస్థను భరించుచా స్వతంత్రముగాక భాల్సా ప్రభుత్వమువారే వహించవలెననియు మెల్లమెల్లగా ఒక్కొక్కటిపంతున సూచనలు చేయబడుచు, తుదకు ౧౩౫౦ఫ. తీరునెలలో శ్రీయుత రావినారాయణరెడ్డిగారి అధ్యక్షతన చిలుకూరులో జరిగిన అష్టమాంధ్ర మహాసభయందు ఏదింటివ్యాసము ప్రయబడెనో చూడుడు:-

(౧) అయిదవ ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ప్రవేశపెట్టిన 'జాగీరుమాలు' చిన్నసంస్థానములవంటి [illegible] గాభావించవలయును. (౨) జాగీరుదారులకుగల పోలీసు అధికారములు ప్రభుత్వమువారు వశపరచుకొని ఖాల్సాయొక్క ఆ శాఖలతో సమ్మేళనము చేయవలయును. (౩) బందోబస్తు వ్యయము కేవలము జాగీర్దారుపైన ఖాల్సాపద్ధతివలె వేయవలయును, (౪) ఖాల్సాయందలివలె [illegible] క్రమమని నిర్ణయించబడిన పన్నులు జాగీర్లలోకూడా ఆదే ప్రకారము వసూలు చేయుటకుండా తగిన తగిన చర్యలు గైకొనవలయును. (౫) ఖాల్సాలో వలె జాగీరులకు మాఫీ లు యివ్వవలయును. (౬) జాగీరు ప్రజలకు విద్యా, ఆరోగ్యము మొదలగు సౌకర్యముల కొరకు ప్రభుత్వమువారు తగు ద్రవ్యము జాగీర్లపైకూడ సంబంధమైన సౌకర్యములు జాగీరుప్రజలకు ప్రభుత్వమువారు స్వయముగా కలుగజేయవలయును.

బ్రిటిషిండియాలో వైస్రాయి గారు చిన్నసంస్థానాలను ప్రత్యేకముండే పెద్దసంస్థానాలలో కలిపివేయ జూచుచున్నారు. మన రాష్ట్రములో అన్ని జాగీర్లయిలాకా ప్రదేశములను ఆ విధముగ పెద్దసంస్థానాలలో కలిపి వేసే సౌలభ్యములేదు. కనుక ఖాల్సాయిలాకా ప్రదేశములలోనే కలుపవలెనను సూచనలు చేయబడినవి. ఇదివరలో కొన్నినెలల్లక్రింద ఆదం స్రాంగుగారు జిల్లాల పోలీసుశాఖయొక్క అధ్యక్షులుగ నుండినసందర్భములో ఈజాగీర్లపోలీసు అధికారములను ఖాల్సాపరము చేయవలెననుసూచన కొంత తీవ్రముగ పోలీసుశాఖయొక్క చర్చక్రిందికి వచ్చెను. కాని ఆతర్వాత చప్పుడు చల్లబడినది. ప్రభుత్వమువారు వైస్రాయిగారిచర్యను గమనించియైనను ఈజాగీరుప్రజల కష్టములకు తగినపరిష్కారము చేయుటకు వెంటనే పూనుకొనవలదా?

ముసల్మానులును భారతీయులే

కాశ్మీర సంస్థానపు నేషనల్ కాన్ఫరెన్సు నాయకుని ప్రబోధము

జమ్ముకాశ్మీరముల నేషనల్ కాన్ఫరెన్సుయొక్క [illegible] సభలో ముసల్మానులు [illegible] దానికి అధ్యక్షతవహించిన షేక్ మహమ్మదు అబ్దుల్లాగారు తమప్రారంభోపన్యాసమందు ఇట్లు ఉపన్యసించిరి:—

"ప్రతిముసల్మానుడును తాను భారతీయుడనియు, తనదేశము భారతదేశమనియు భావించవలెను. ముసల్మానులమైన మనము భారతదేశములో పుట్టినాము. మనమిక్కడనే చావవలసియున్నది మనరెత్తురు ఈదేశస్థుల ప్రవాహములలో ను ప్రవహించుచున్నది. కాశ్మీరము మొదలుకొని కేపకామరిన్ వరకును ఖైబర్ కనుమనుండి నేపాళము వరకును మన ఆస్తి వ్యాపించి యున్నది. భారతదేశము మన మాతృభూమి. ముందునను అంతే. దానిని విదేశీయులపాలనము నుండి విమోచనచేయుటకు మనము సమరంజేయవలెను. దేశములో అన్నిపార్టీలవారలను కలిసి ఒక్కటిగా జాతీయప్రభుత్వమును కోరవలెను. ఇప్పటి రాజకీయ ప్రతిష్టంభనమునకు కారణము బ్రిటిషుప్రభుత్వము యుద్ధములో చేరుటకు భారతదేశముయొక్క అభిప్రాయమును అడుగకున్నందువలనే. కాంగ్రెసు ఫాసిజమునకును, నాజిజమునకును ప్రతికూలమైనదని నాకు నమ్మకమే. వైస్రాయిగారితో గాంధి మహాత్ముని ఉత్తరప్రత్యుత్తరములవల్ల భారతదేశములోని ప్రతిష్టంభనమును పరిష్కరించుటకు ఒక అవకాశము చిక్కినది. దానిని ప్రభుత్వమువారు తిరస్కరించివేసినారు. భారతదేశానికి స్వాతంత్ర్యమునిచ్చినట్లు వెంటనే ప్రకటించి, కేంద్రమున జాతీయప్రభుత్వము యేర్పాటుచేసినచో భారతీయులు చైనీయులవలెను రష్యనులవలెను అంత ఉత్సాహములతో పోరాడగలరు. ఘనతవహించిన కాశ్మీరమహారాజాగారు రాజ్యసంస్థానములో వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించి తమ ఉదారాశయములకు [illegible] చేరగాక. యుద్ధమువల్ల కలిగిన కష్టములు ఆ విధముననేగాని పోవలెను.

(ఫ్రీ.ప్రె.)

జిన్నాగారి పాకిస్థాన్ రాజధానీ నగరము

క్రొత్తఢిల్లి, ఏప్రిలు ౧౩

జిన్నాగారు లాహోరులో స్థిరనివాసము చేర్పరచుకొన యత్నించుచున్నారని "సివిల్ అండు మిలిటరీ గజెట్" అనుపత్రికలో ప్రకటించబడినది. ఇందువలననే జిన్నాగారేర్పరచదలచిన పాకిస్థాన రాజ్యమునకు లాహోరు రాజధానీనగరము గానుండుటకైయుండవచ్చునని ఊహించవచ్చునా! కాని పంజాబు మంత్రివర్గమువారినుమ గురించి యు అవాప్తిపు ముస్లింలీగు [illegible] లను గురించియు జిన్నాగారు లాహోరులోవ్వచున్నారని లాహోరువార్తలవల్ల తెలియుచున్నది. జిన్నాగారు అప్పుడే క్రొత్తఢిల్లిలో ఒక పెద్ద స్థానమునకొనినా. ఏగునాయకులలో ఒకరు జిన్నాగారికొరకుమన లాహోరులోకొన్ని భూములనుకొనినారని ౧౫ లాహోరు పత్రికలో ప్రకటితమైనదని క్రిశ్చెన్ ఉన్నిగ్ పత్రికయొక్క ప్రత్యేక విలేఖరుడు ఏప్రిలు ౧౩తేది క్రొత్తఢిల్లినుండి తెలిపినారు.

జెయిలునుండి పరారి

బెజవాడ, ఏప్రిలు౬

[illegible] భారతదేశరక్షణ నియమముల ననుసరించి నిర్బంధములో ఒక [illegible] తప్పించుకొనిపారిపోయినట్లు తెల్సినా. ఆతడు ఎవరు గానిగమనించకుండ గోడదాటిపోయెను.

(ఏ. ప్రె.)

కాంగ్రెసు సత్యాగ్రహము పోలేదు

బొంబాయి ౩ ఏప్రిలు

బొంబాయికార్పొరేషను సభ్యులైన ఎస్. కె. పాటిల్ గారు [illegible] స్థానమునకు పోటీచేయుటకు [illegible] వచ్చారు. అందుకు కాంగ్రెసు [illegible] సభ్యుడగు యం. పి. గోపాలగారు [illegible] పోటీచేయబడరనేను. అందువలన ఆ స్థానమునకు [illegible].

(ఫ్రీప్రెస్)

భారత రక్షణ నిబంధనల కింద అరెస్టులు

పెషావర్, ఏప్రిలు౭

[illegible] కొంతకాలముండి [illegible] ఒకరిని [illegible] నెలల క్రిందట [illegible] నిబంధనల క్రింద [illegible] న్యాయస్థానములో విచారణ [illegible] చేయబడెను.

(యు.ప్రె)

దేవతాప్రీతికై నాలుగు బలి

లాహోరు, ఏప్రిలు౬

లాహోరులో శీతలాదేవిమందిరములో [illegible] దేవతప్రీతికై [illegible] నాలుగు [illegible] మాయమై [illegible] చేతులను కొయబడి [illegible] అగుపడినవి. [illegible] నల్లరంగు [illegible] బయటపడినవి. బలియైన [illegible].

(యు. ప్రె)

వైస్రాయిగారి జవాబు ఆచారి గారి ఒళ్లుమంట

ఏనార్టీలకుగాని సెలవని నాయకుల మహాసభవారి తీర్మానముల విషయమై [illegible] వైస్రాయిగారిచ్చినజవాబుచే శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారికి ఒళ్లుమండినది. వారింత బొంబాయిలో ఏప్రిలు౧౧ తేదిన వైస్రాయి గారి జవాబును గురించి తమఅభిప్రాయమును వెల్లడించుచు, జాతీయ భారతదేశమును అవమానించుటయు యత్నించుచున్నారో ప్రభుత్వమువారు చాటుమాటునను, నర్మగర్భములను పనిసాగింపగలరని చెప్పినారు. ఆచారిగారిట్లనినారు: వైస్రాయిగారిజవాబులోని సూచనలు అయుక్తియుక్తములని నిరూపించి, ఇంతేసువైస్రాయిగారు భారతదేశాన్ని, జంపబలము తప్ప మరి దేనిచేగాని ఇప్పటి పరిపాలన వ్యవస్థతో తృప్తిపడవలెనని కోరినట్లైనది."

శిశువుతో సహా తల్లి అరెస్టు

బొంబాయి, ఏప్రిలు౧౧

అడ్వొకేటుమన్నా, భారతీయ క్రైస్తవుల అఖిల భారతమహాసభయొక్క అసిస్టెంటు సెక్రెటరీయునగు వయిలెట్ ఆల్వాగారి నేటి సాయంకాలము జాతీయవారపు స్త్రీలదినము సంబంధమున చౌపాటీలో ఒక బహిరంగసభలో ఉపన్యసించుటకు యత్నించుచుండగా అరెస్టుచేయబడిరి. ఆమెను ఆర్థర్ రోడ్డుజెయిలులో ౫నెలలప్రాయపు ఆమె శిశువుతోకూడ నుంచినారు.

(ఫ్రీప్రెసుజర్నల్)

మాల్వీల అరెస్టు

హబీగంజ్, ఏప్రిలు౧౦

బనియాచంగులో జమియతుల్ ఉలేమాకు చెందిన అయిదుగురుమౌల్వీలను స్పెషల్ కానిస్టేబిల్సుగా పనిచేయవలసినదని ఆజ్ఞాపించిరి. వారలు అందుకు నిరాకరించుటవల్ల ప్రాసిక్యూటు చేయబడినారు.

(యు.ప్రె)

పారిపోయినవాని అరెస్టు

హైదరాబాదు (దక్కన్), ఏప్రిలు౧౦

"హైదరాబాదు బాంబుకేసు" అని జనులలో ప్రసిద్ధిచెందిన అభియోగములో ప్రసిద్ధుడైన నేరస్థుల - నొకడగు ప్రతాపసింగ్ అనునతడు పోయిన కొన్నినెలలనుండి కనిపించకయుండెను. ఆతడిపుడు అమృతసరులో అరెస్టుచేయబడినాడు. ఈకేసులో అందరునేరస్థులను యావజ్జీవద్వీపాంతరవాస శిక్ష విధించబడియుండెను. ప్రతాపసింగును విచారణకై హైదరాబాదుకు పంపించెదరు.

(యు.ప్రె.)

కమ్యూనిస్టులపై చర్యలు

కలకత్తా, ఏప్రిలు౧౦

మిడ్నపూరులో పనిచేయుచుండే కమ్యూనిస్టు ఖైదీలు ఏప్రిలు౭వతేదిన తామ్లుకులో అక్కడ నొక పార్టీకార్యాలయమునకు ప్రారంభోత్సవము జరుపుచుండగా అరెస్టుచేయబడిరి.

రంగపూరు, ఏప్రిలు౧౦

రంగపూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ శాఖయొక్క కార్యదర్శియగు శచీంద్రఘోష్ గారిని భారతదేశరక్షణ నియమాలననుసరించి నిర్బంధించేసియుంచి బెయిల్పైసభలో గాని, ఊరేగింపులో గాని పాల్గొనరాదని ఆజ్ఞాపించినారు. శంకర్ రామెగారిని కూడ నిర్బంధనచేసియుండినారు.

(యు.ప్రె)

పార్లమెంటులో కాంగ్రెసు దూషణ

బ్రిటిషుపార్లమెంటుయొక్క లార్డుల సభలో ఏప్రిలు౬,౭ తేదిలలో ఇండియాను గురించిన చర్చ జరిగెను. ఇండియాయొక్క అండర్ సెక్రెటరీ ఆఫ్ స్టేటుగా క్రొత్తగావచ్చిన లార్డు మన్సుగారి ఉపన్యాసముతర్వాత లార్డు సేమ్యూయల్, లార్డు బర్డువుడు, లార్డుహెయిలీ మున్నగు సభ్యులు బ్రిటిషు సామ్రాజ్యముకొరకుగు వ్యాప్తపరము ఉపన్యాసములు చేసిరి. సేమ్యూయల్ గారు కాంగ్రెసును, గాంధిగారిని నిరంకుశాధికారకాంక్షులని దూషించిరి. లెబర్ పార్టీసభ్యుడగు లార్డు ఫారింగ్డన్ గారు మాత్రము భారతదేశములోని ప్రతిష్టంభనమును తొలగించుటకు గుండ్రబల్లసమావేశము జరుపవలెనని సూచించిరి.

చేనబుపట్టు పరిశ్రమకై ఒక డిగ్రీ

చేనుబుపట్టు పరిశ్రమమునకు సంబంధించిన విద్యకై ఒక డిప్లొమాను ఏర్పాటుచేయవలసినదని బెంగాలు ప్రభుత్వమువారు కలకత్తావిశ్వవిద్యాలయమువారికి సూచించగా, ఆవిద్యాపీఠమువారు అసూచనను ఒప్పుకొనినట్లు తెలియుచున్నది.

ఈయుద్ధం ఆఖరుదిగా తోచుటలేదు

వెల్లిబక్ గారి ఉపన్యాసము

అమెరికాసంయుక్తరాజ్యములలో సవలల రచయిత్రియు,నోబెల్ బహుమతిని పొందినవారలునగు వెర్లుబక్ అనునామె న్యూయార్కునగరములోచేసిన ఒకఉపన్యాసములో ఈయుద్ధము స్వాతంత్ర్యమునకై జరుగుచున్న పోరాటపులక్షణములుకోల్పోవుచున్నదనియు, దీనితర్వాత మరొక యుద్ధము జరుగగలదనియు, ప్రజాస్వామికవ్యవస్థలను, ఫాసిజమునకును అదేదో కడపటియుద్ధముగనుండగలదనియు చెప్పవరకు అందరును దిగ్భ్రమజెందిరని ఇంగ్లాండులో ప్రకటితమగుచుండు "మాంచెస్టరు గార్డియన్" అను పత్రికకు దాని న్యూయార్కువిలేఖరి వార్తనుపంపినాడు. పోయిన సంవత్సరము యుద్ధములో నొకమార్పువచ్చినదని ఆమెకు అనిపించుచున్నది. ఆమె యిట్లు చెప్పినది:-

ఇప్పటికి సుమారు ౬నెలలక్రింద అసియాప్రజలు యూరపు, అమెరికాలలోని శ్వేతజాతి ప్రజలకు ప్రతికూలురైయుండిరోజుండెను. అనుభ్యాసమునములో ప్రపంచప్రజలందరి స్వాతంత్ర్యమునకై చేయబడుచున్న యుద్ధమని ప్రకటించకల్గినంత గొప్పకాలం అప్పుడుండినది, నేడు మనము యెదుర్కొనుచున్నట్లుగా మరియొక యుద్ధమును యెదుర్కొనవలసి యుండకపోయెడిది. ఇప్పటియుద్ధముదానికి ప్రారంభమువాత్రమే. ఇపుడు యెవరుగాని ఈయుద్ధమునకును తర్వాతి యుద్ధమునకును మధ్యకొంచెము ఊపిరివిల్చుకొను సంధివ్యవధియైనను ఉండుగాకయని అనించుట తప్ప మరేమియుచేయలేరు. అట్టివ్యవధియుండగలదని యెవరును గట్టిగాచెప్పలేరు. యెంపుకొనగా అవసరమైనసమయములో ఈయుద్ధమునొక్క నిజమైనఅర్థమును ప్రకటింపగలిగినంత గొప్పవారెవరుగాని మనకులేకుండిరి. ఈవిషయమును మనము గమనించవలెను. మననాయకులమనన్నులు వారలుండేస్థానములనిరాకే పోతును. ప్రపంచమునందలిసాగురించి వారుఆలోచించజాలకైరి. ప్రపంచమునగా సైనికులను సేనలను అక్కడికి [illegible] చుట ఇక్కడికి పంపించుట అనుఅర్థములో [illegible] రించుచున్నట్లు భూగోళమనినా అర్థముకాదు. మానవలోకమనినా అర్థము. ఈయుద్ధముయొక్క యుద్ధోద్దేశ్యములు ఒకవిశ్వవ్యాప్తి గలవైయుండెను. ఇదియొక సేనల పోరాటమైనది. స్వాతంత్ర్యపు పోరాటముగానుండు లక్షణము దీనిలో పోయినది.

ఇండియాకు సహాయముచేయుటకు యెట్టివిధానములు లేకపోయెనని అమెరికా సంయుక్త రాజ్యములో యెక్కడగాని జాతిమత భేదవిచక్షణమువదలునట్లు చేయజాలకపోవుటయు వెర్లుబకు గారిఆక్షేపణలకు గురియైనవి, ముందురానున్న పోరాటముయొక్క లక్షణము విషయములో మనము మోసపోరాదు... జర్మనీపక్షము వారిపై విజయమురాగానే ఫాసిజంమీద విజయమువచ్చినట్లుకాదు....... ఇదితెలిసికొన్ననే యూరపులో గాని మనదేశములో గాని నాగరికతను మాత్రమేగాక మానవులనాగరికతనంతటిని రక్షించుటకు మనకు చేతనైన దానిని మనముచేయగలుగుదుము. మనమీ యుద్ధమునుస్వాతంత్ర్యమునకై ఒ గుడు ద్ధముగా జేయనిచో మనస్వాతంత్ర్యమునే మనము కోల్పోయెదము. అటులేనిచో జీవితమే నిరుపయోగమనిపించును."

రాణిగారి నగరులో బట్టల మిల్లు

లాహోరు, ఏప్రిలు౬

లాహోరుజిల్లా మేజస్ట్రేటు లాహోరులో పూంఛిరాణిగారినివాసమును ఒక బట్టలమిల్లుగా ఉపయోగించుకొనుటకై భారతదేశరక్షణ నియమాలననుసరించి ఆజ్ఞనొకదానిని ఇదివరకే చేసియుండిరి. దానిపై పూంఛిరాణిగారు లాహోరు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి, మరియు న్యాయమూర్తి రాంలాల్ గారలసన్నిధిలో అప్పీలుచేసెను. అప్పీలు నేడు త్రోసివేయబడినది.

(అ.ప్రె)

బొంబాయి అసెంబిలీ స్పీకరు అరెస్టు

అహమ్మదాబాదు [illegible]

బొంబాయి శాసనసభయొక్క అసెంబ్లీలో స్పీకరగు జి. వి. మావలంకారు [illegible] అరెస్టుచేసినారు. [illegible] కాంగ్రెసు [illegible]

కాగితపు కరవు- ప్రాతపత్రికలు తీక్ష

కాగితముకరవు కారణముచే మూసబు నగరులో [illegible] అధికారులు ప్రాతపత్రికలవద్దనిపదలుకొనన్నయించినారు. [illegible] లను విద్యార్థులు నోటుతో జవాబులు చెప్పవలసియుండును.

నిజాం రాష్ట్రమున ఆంధ్రోద్యమము

దేవులపల్లి రామానుజరావుగారు బి.ఏ.

ఇంతవరకు తొమ్మిది ఆంధ్రమహాసభలు జరిగినవి. పదియవమహాసభ అనతికాలమునజరుగబోవుచున్నది. ఇందునిమిత్తముగా నొకలక్షరూపాయల నీసభలనిమిత్తము ఖర్చుచేసియుండవచ్చును. కావున నొకమారు ఈయాంధ్రోద్యమమును పరిశీలించుట యప్రస్తుతముకాదు.

మనసభలు నిజాంరాష్ట్రాంధ్రులలో చక్కని ప్రబోధమునుకలుగజేసి ప్రశంసనీయమగు సేవను సలిపినవనుట సత్యమే. కాని నిర్మాణ కార్యక్రమమునంత మనమహాసభలు శ్రద్ధవహింపలేదు. పల్లెటూళ్లలో ఒట్టిలదగ్గ విపరీతముగాపెరుగుచున్నది. మనగ్రామాదులలో అనేకులు నేతపనివారు లేకలరు. కావున మనమహాసభానాయకులు, ఖద్దరు ఉత్పత్తినిగురించి ఇకముందయినను శ్రద్ధవహించుట యావశ్యకము. మనగృహపరిశ్రమలను పోషించుటయు అవశ్యకర్తవ్యము. ఇందువలన పనిపాటులు లేనివారికి పనికల్పించినవారమగుటయు మనయవసరములును పూర్తియగును. పరిశ్రమల నుద్ధరించినవారమగుదుము. సభలలో వ్యర్థవాగ్ప్రదర్శనము జేయుటవలన యెట్టిప్రయోజనము లేదు. ప్రజాసేవకొరకు ఉద్భవించిన ఏసంస్థయునిర్మాణ కార్యక్రమమును విస్మరించుటకు వీలు లేదు.

పదిసంవత్సరములనుండి ఆంధ్రోద్యమము ప్రబలుచుండియు మనకొక దినపత్రిక లేకపోవుట విచారకరము. ఆంధ్రోద్యమపరమావధి ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధి వాఙ్మయము జాతియొక్క శ్రేయమునకు ముఖ్యకారణము వాఙ్మయ సేవను అగునిక కాలమున పత్రికలు ముఖ్యసాధనములు.

ఆంధ్రమహాసభ ప్రత్యేకమతమునకు సంబంధించిన సంస్థకాదు. అదియావదాంధ్రులకు సంబంధించినది. తెలంగాణమునందలి ముసల్మానులుకూడ ఆంధ్రులే. కానివారికీసంస్థతో నెట్టిసంబంధమును ఉండుటకానరాదు. మహాసభానాయకులీవిషయమునుగూర్చి విచారించవలయును.

మహాసభతోపాటు ఒకసారస్వతసభకూడ జరిగినమేలని తోచుచున్నది. తెలంగాణమున సారస్వత విషయమున నెట్టిసంచలనము లేకపోవుట శోచనీయము. వైజ్ఞానికవిషయములందు కృషి కంతగారక్తిలేదు. సారస్వతసభలు మనయాయుల సత్యమును కొంతవరకు పార్ద్రోలవచ్చును.

త్యాగము, సేవ ప్రజాహిత సంసలకు ఆశ్యకము. నాయకత్వమునకై ప్రాకులాడక మనరును యీవిషయమును గమనించుట ముఖ్యము. నేడు మనదేశమున ఆర్థికక్షోభ దినదినము అధికయుంచుచున్నది. ధరలు విపరీతముగ పెరుగుచున్నవి. ఆహారపదార్థములు లభించుట చాలకష్టమగనున్నది. ఈవిషయములను మహాసభ చక్కగానాలోచించి తమయమూల్యములగు సలహాలనొసంగి ప్రజలకు తమ చేతనగుసహాయమొనరించుటకు కార్యక్రమము నేర్పాటుచేసికొందురని ప్రార్థన.

రెండవ ఆర్యమహాసభ, నిజామాబాదు

హైదరాబాదు సంస్థానపు ఆర్యమహాసభ ఈ ఏప్రియల్ ౨౨, ౨౩, ౨౪, తారీఖులలో అనగా సోదము (౧౬, ౧౭, ౧౮ ఖుర్దాద్ ౧౩౫౨ ఫ) గురు శుక్ర, శని, వారములలో నిజామాబాదులో జరుపుటకు ఆర్యప్రతినిధి సభచేత నిశ్చయింపబడినది.

అధ్యక్షులు— శ్రీగణపతిశాస్త్రిగారు, బి.ఏ. ఎల్.ఎల్.బి. (గుల్బర్గా) స్వాగతాధ్యక్షులు మాణిక్యరెడ్డిగారు.

౧౮౯౨ (క్రీ) సంవత్సరమున హైదరాబాదులో ఆర్యసమాజము స్థాపింపబడినది. అనగా హైదరాబాదు — సమాజము స్థాపింపబడి ౫౧ సంవత్సరములైనది. కాన ఇది యుక్త సూచనగా రథమును కూడ ౫౧ యెడ్లనుకట్టి అధ్యక్షుల ఊరేగింపు జరుపబడును. ఊరేగింపులో మేలయిన యెడ్లు పాల్గొనగలవు.

ఈ మహాసభకు వచ్చువారి భోజనములకు మంచిమంచి హోటళ్లు పెట్టబడును. అందులో లేకున్నచో రేట్లకే ఉత్తమమైన భోజనపు ఏర్పాట్లు జరుగును.

ఈసమయమున నాలుగటికెట్లు అత్యావశ్యకములు. తమకాలంటికీటు భోజనాది సతులకొరకు సమాజములు తమపేర్లను వెంటనే పంపవలయును.

తిర్మానములు పంపగోరువారు ఏప్రిలు ౧౫ తేదిలోపల పంపుదురుగాక.

ఈసమయమున మహాసభతరపున తయారుచేయబడు రాధాకృష్ణనగరములో ఒకబజారు ప్రత్యేకము దుకాణములకైయుంచబడును కాన దుకాణములు పెట్టగోరువారు వెంటనేకార్యదర్శులకు జరుపుకోవలయును. ఈనగరములో మహాసభకువచ్చు స్త్రీ పురుషులకంతరకు పంపుల ద్వారా స్నానాదివసతులన్నిటికి మంచి ఏర్పాట్లు చేయబడుచున్నవి.

"ఫోటోలు ఫోటోసామానులు"

మీఫిలిములు కడుగబడును, ప్రింటు జేయబడును, మరియు పెద్దసైజులోకి కూడా జేయబడును.

మేము మీకు ఫోటోలు అనేకవిధములైన పోజులలో ఒకరూపాయి రేటునుంచి మొదలుకొని తీయుదుము.

ఇచ్చటఒక్కటేసే కళదు.

"హసగ్రాఫు స్టూడియో"

ఆబిదుబిల్డింగు హైదరాబాదు దక్కన్

దయచేసి జ్ఞాపకముంచుకొనుడు

పేరు, మంచి పనితనమునుబట్టి అనుకరించుట కలదుగనుక.

గోతిలో పోవడానికి గొడ్డలెందుకు?

కుటుంబీకు లందరును ప్రపంచ ఖ్యాతిగాంచిన ఆంధ్రుల 'హెచ్ రిజూవినో' సేవనవలన మసూచికమునకు నైజమైనరక్షణ మరియు అన్నివిధముల రోగములు, జాడ్యముల చికిత్సపొందండి. అది 24 గంటలలో స్వతస్సిద్ధమైన శక్తిని యిచ్చును. మరియు చిరకాలారోగ్యము కలుగజేయును. అది అన్నినొప్పులు, వాతరోగము, సంధివాతము, దగ్గు మొదలగువానిని తొందరగా బాగుపరచి కనుదృష్టిని అధికముజేసి, చాలాకాలమునుండి ఉన్నరోగములు మరియు పైరోగములవలన బ్రతుకుపై ఆశలేనివారినికూడ అత్యద్భుతముగా ఆరోగ్యవంతులజేయును. దీనివలన వేలకొలది బాగుపడినారు. స్టాకిస్టులదగ్గరనుండి తొందరగా ఒక సీసాను తెచ్చుకొనుము.

సయ్యద్ అబ్దుల్ రజాక్ కంపెనీ

మ, ఘ. వ. నైజాముకు కెమిస్టులు, హైదరాబాదు-దక్కన్

దగ్గును పూర్తిగా నయముచేసి కొనుటకు

'జెండా-మార్కు' ట్రేడు మార్కు

జాండువారి కాంఫో-కోడీ-వానక

1 హానికరమగు ఔషధములు ఉపశమనము కలుగజేయు మందులు గలవు త్వరలో దగ్గును నివారించును.

2 అద్భుతమైన, మరియు దీర్ఘకాలమునుండి ఉన్నరొమ్ముపడిశెము పూర్తిగా నయముకాగలదు.

3. మరియు ఇతర ఊపిరితిత్తుల జబ్బులనని అమోఘముగా పనిచేయును. ఉపయోగించండి.

జాండుఫార్మావర్క్సు, లిమిటెడ్ బొంబాయి.

నైజాంరాష్ట్రపు ఏజంట్లు

డి. జె. పారిఖ్ అండుకో, సికిందరాబాదు.

ఇ ఫా ట్ తో

రాబోవుసంతతిని సంతోషకరమైనదిగను ఆరోగ్యకరమైనదిగను తయారుచేయుడు



శిశువులయొక్క మృదువైన జీర్ణకోశములను దృఢపరచును. మరియు వారిని అన్నివిధములైన శిశురోగములనుండి కాపాడును. పండ్లు వచ్చునపుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని నిరూపించబడినది.

అన్నిచోట్లను దొరకును

తయారుచేయువారు:—

హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

హైదరాబాదు-దక్కన్

మూలవ్యాధి

మూలవ్యాధిని నిర్మూలముచేయుటకు "అర్షారిబిల్లలు" శ్రేష్ఠమైనవి. మీరు అనేకవిధములైన మందులు ఇంజెక్షనులు, ఆపరేషనులు మొదలగువాటిలో విసుగుజెందినచో అర్షారిని వాడుడు. ఇదిరక్తస్రావమునాపును మరియు లోపటను బయటను బలహీనతపోయిన మూలవ్యాధిని పోగొట్టును. సీసా వెల రు ౧-౧౨-౦ బి.జి. మాత్రమే: పోస్టేజి ప్రత్యేకము.

తయారుచేయువారు:- హెర్బల్ హీలింగ్ కంపెని బొంబాయి, 7

Manu faturers:-Herbal Healing Co., Bombay- 7

ఏజంట్లు:- ౧- సయ్యద్ అబ్దుల్ రజాక్ అండ్ కం, హైదరాబాదు దక్కన్

౨- కింగ్ అండ్ కో: హైదరాబాదు దక్కన్

౩- మూల్చంద్ అండ్ కో. సికిందరాబాదు

మంచిరకపు వస్త్రములు

మంచివస్త్రాలే గొప్పతనము, మానవుడు ఎన్నికష్టములలోచిక్కినను మంచి దుస్తులపై దృష్టిపడిన సంతోషపడును. మీకు కొత్తఫ్యాషన్ అనేకరకములబట్టలు కావలసిన పత్తరుగట్టిపైనగల ప్రసిద్ధదుకాణమునకు విచ్చేయుడు. ఇచ్చట స్త్రీపురుషులకు ప్రతి అవసరములగుడ్డలు తక్షణం లభించగలవు. ఇంతపెద్ద కొత్తగుడ్డలనిలువ చూచినపిదప మీకు సచ్చరనేమాట లేదు. ధరలుకూడ బజారుకంటె తక్కువ.

సౌలభ్యముకొరకు టెలిఫోన్ నం 2709


జ్ఞాపకముంచుకొనుడు

ట్వీడు, సిల్కు, షర్టింగు ఒకేఅపూర్వ కేంద్రము

ఆర్. వెంకోజీ

పత్తరుగట్టి హైదరాబాదు

ప్రస్తుతజీవనానికి అత్యావశ్యకమైనది



FEELING OF HAPPINESS AT TABLE

గోతిలోపోవుదానికి గొడ్డలితేవలసిన పరిస్థితిరానివ్వకూడదు. వ్యాధిప్రారంభమునే తగుఔషధము సేవించినచో ప్రమాదస్థితులకు కావుంద దు ఈలవణమును సేవించినయెడల అజీర్ణము, పుల్లత్రేన్పులు, కడుపుబ్బరము, పైత్యము, కామిలా, వాయునొప్పులు, ఆంత్రములందు ఆమము, కడుపునొప్పి, అన్నివిధములశూలనొప్పులు బల్ల, అత్యుష్ణము మలబద్ధకములను, నివార్ణలనముతోనూ శరీరమునకుఆరోగ్యము లిగించును.

20 దినములకుసరిపోవు 2 ఔన్సులఖుండు ఓ ౦. రు. 2-0-0

శంకరుషేరు కంపెనీప్రక్కను అఫ్జల్‌గంజ్ హైదరాబాదు దక్కన్

స్టాకిస్టులు—లక్ష్మీస్టోర్సు, రైల్వేస్టేషను యెదురుగా సికిందరాబాదు

పి. వెంకటస్వామి అండు సన్సు, ఇంపీరియల్ పోస్టాఫీసురోడ్డు హైదరాబాదు.


సంగీతము

నేర్చుకొనుటకు వాయిద్యాల ముఖ్య అవసరము, కావున మీ యిష్టానుసారముల వాయిద్యాలు దొరుకుస్థలమును జ్ఞాపకముంచండి.

జనరల్ మ్యూజికల్ మార్టు

మోజంజాహీ మార్కెటు ఎదుట

హైదరాబాదు - దక్కన్



కాశ్మీర్

అన్నివిధములగు దగ్గులు, ఉబ్బసము, ఆయాసము, మొదలగు అన్ని శ్లేష్మరోగములకు అన్నికాలములయందును అమోఘముగా పనిచేయును.

అన్నిమందుషాపులలోను దొరకును

డిస్ట్రిబ్యూటర్సు ఈశ్వర ఫార్మసీ,

పి. బి. 127. మద్రాసు.

లాతూరులో పోలీసుతుపాకుల కాల్పులు

ఐదుగురి మరణము

హైదరాబాదు ప్రభుత్వమువారు ౧౨ ఏప్రిలు నాడు యీక్రిందివిధముగా వార్త ప్రకటనము చేసినారు.

౯వఏప్రిలునాడు రాత్రి గం॥౧౧కు. లాతూరునుండి ఉద్గీరుకు రెండు మోటారు లారీలలో జొన్నలుతీసుకొని పోవుచుండిరి. లెటువంటి అయిదునూర్లమంది వారిచుట్టుచేరి లాతూరులో ధాన్యముతక్కువున్నదని నిరోధించిరి.

ఇంతలోకొంతమంది పోలీసులు, రెవెన్యూతాలూక్దారుసహాయులువార్లు అక్కడికిచేరి గుంపుతో వాదించుచుండిరి. కాని చీకటిలోమండిజారీని లూటి చేసి మందికూయమైపోయిరి. మరికొంతసేపటికి ౧౫౦-౨౦౦మందిరెండుబండ్లలోచక్కెర,గ్యాసుదబ్బాలున్నంచగా వాటినిలూటిచేసిరి. వారిలోఒకరిని మాత్రము పోలీసులుపట్టుకొనగల్గిరి. తక్కినవారు తప్పించుకొనిరి.

మరునాడు ఉస్మానాబాదునుండి మొదటి తాలూకదారు జిల్లాపోలీసుఅధికారి లాతూరుచేరిరి. వారివెద్ద సాయుధులైనముప్పైమంది పోలీసువారు వుండిరి. అదినముపోలీసువిచారణ జరుగగా ముప్పైమందినిందితులజాడ కొరికను.

౧౧వ ఏప్రిలునాడు వామంది అరెస్టుచేయబడిరి. మధ్యాహ్నము వెయ్యిమందివరకు ఆయుధాలతో లాతూరుబజారులోనిండుకొని లూటీచేయుటకు సిద్ధపడిరి. పోలీసులు నిరోధించిరి. ఇంతలోరెండువేలమందివరకు ఆయుధాలతో పోలీసుస్టేషనుచుట్టు చుట్టుకున్నారనివార్తవచ్చెను. జిల్లాపోలీసు అధికారియు, పోలీసుసిబ్బందియు, పోలీసుఠానావద్దకువచ్చిరి. గుమిగూడినమందియొక్క నాయకులు తానాలోనిర్బంధింపబడిన ౯మందినిందితులను జమానతుపైన వదలవలసినదనిచెప్పిరి. దానికిపోలీసు అధికారి ఒప్పుకొనలేదు.

ఇంతలోబందీగామునున్న ౬ మంది దానాము దావాయని కేకలువేసిరి. జిల్లాపోలీసుఅధికారివారికి నిర్బంధమున్నటుల అజ్ఞాపించగా, బంధనపుగదిద్వారములు తెరువబడెను. ఆసమయములో గుంపులోనివారందరు తానామీదపడిరి. నిర్బంధితులు బయటుపడిరి. వారికిమరల పలాయనమునుచిత్తగింపమొదలుపెట్టిరి.

జిల్లాపోలీసుఅధికారి తన సిపాయిలతో వారి వెంటబడినిందితులను వదలండివదలండిఅని కేకవేసెను. గుంపు పెడచెవినిబెట్టెను, పైగా వారిలోనుండి కొందరుపోలీసువారిపైన తుపాకులనుకాల్చిరి. అప్పుడుజిల్లాపైనున్నట్టి రెవెన్యూతాలూక్దారి సెలవుతో జిల్లాపోలీసుఅధికారి తనసిపాయిలతో గుంపుపైకాల్చుమనిచెప్పెను. ౧౫మందిపోలీసువారు రెండురౌండ్లనుకాల్చిరి. ముఖ్యముగా జనులగుంపునుండికొందరు ఒకరెద్దులబండిని చాపుచేసుకొని పోలీసువారినికాల్చుచుండిరి. వారిపైననే పోలీసువారుకాల్చిరి. తత్ఫలితముగాజనులనాయకుడు ఒకడు మరణించెను. పోలీసుద్దర్శకులపైనగాయము లుతగిలెను.

మొత్తముపైఅయిదుమంది చనిపోయిరి. పన్నెండుమందికి గాయములుతగిలెను. చనిపోయినవారిలో అమ్మనిండ్లవాడు ఒకడుండెను. వాడుయొద్దు బడిలోవుండినాడు. బండికి తనకమూల వుండినందున పోలీసువారికిపిల్లవాడుకన్పడలేదు. జనులగుంపునుండి పడలుతుపాకులగుండ్లనుండి పోలీసువారు ఎవరూచావలేదు. పోలీసునాకాలగోడపైన జనులనుండివచ్చినతుపాకిగుండ్లతోపడునాలుగుంపుల తగులుకొనెను. గుంపుయొక్కనాయకులువిశేషముగాతుపాకులుకాల్చుచుండినందునపోలీసులుగుంపువెంటవెళ్ళజాలకపోయిరి. అజనుచేత తప్పించుకున్నఖైదీలుకూడా అగుంపులోబడి పారిపోయిరి. మద్రాసునుండి హైదరాబాదునుండి పోలీసుదళముతో గాస్‌గారు లాతూరుచేరిరి. మొదటితాలూక్దారుపూరిలో రాత్రియెవ్వరున్నూ బయటతిరుగకూడదని కర్ఫ్యూఆర్డరు ప్రకటించిరి. అయిదుమందికంటెయెక్కువ గుమిగూడ కూడదనియును యెవ్వరున్నూ ఆయుధములు పట్టుకొనకూడదనియు ఆజ్ఞలనుప్రకటించిరి.

అల్లరులు శాంతించినవి. ఇంతవరకు ముప్పదియైదుమందిని అరెస్టుచేసినారు. ప్రభుత్వమువారు ఒక విచారణకమిటీని ఏర్పాటుచేయుచున్నారు. ఆకమిటీఅధికారులు ఆకమిటీసభ్యులపేర్లు ముందు తెలపబడును.

ఏకవర్గ ప్రణాళిక

(స్వ-వి) హైదరాబాదు(దక్కన్)౧౧-౪-౫౦

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభయొక్క హైదరాబాదు జిల్లాసంఘపుకార్యసమితి నేడు సమావేశమయ్యెను. దశమాంధ్రమహాసభయొక్క అధ్యక్షు నిఎన్నుకొనుటకు సమయము ఖుర్దాదు ౨౫వ తేది సాయంకాలము ౬గం. లవేళ నిర్ణయించబడెను. దశమాంధ్రమహాసభకు ప్రతినిధులుగ యెన్నుకొనబడినవారలు ప్రాథమికసభ్యులైయున్నారోలేదో పరిచూచుకొనుటకు ఇద్దరుకార్యదర్శులు, అధ్యక్షులు నియమిష్మైరి. ఇదివరకుసిద్ధపరచిన ఉపనియమావళినిరాబోవుసభలో ప్రవేశపెట్టవలెనని సూచితమైనది. శ్రీయుతులు రాజబహదర్ గౌడు,పెట్లూరిమాణిక్యరావు, బొజ్జంనరసింహులుగార్లును, సికింద్రాబాదునుండి ఒకరునుకలిసి ఏకవర్గ ప్రణాళికను సిద్ధపరచి పల్లీసమావేశములో ప్రవేశపెట్టవలెనని కోరబడినది.

దశమాంధ్రమహాసభయొక్క ఆహ్వానసంఘము ఏర్పాటుచేయబడినత్వాత ఇంతవరకుఏమిపనులు జరిగినవనువిషయమై సికింద్రాబాదుసభ్యుడైన ఏపూరి మాణిక్యంగారుజడుగగా ఆవిషయమై ఆహ్వానసంఘమువారిదృష్టిని ఆకర్షించుటకు తీర్మానించబడినది.

చార్‌మినార్ సిగరెటుఫ్యాక్టరీ కార్మికులను గురించి రాజబహదర్ గౌడుగారుతెచ్చిన తీర్మానమునుప్రభుత్వమువారికిని, దానిప్రతులను పారిశ్రామికకార్యదర్శికి, ప్రధానమంత్రిగారికి, న్యాయశాఖకార్యదర్శికి, చార్‌మినార్ సిగరెటు ఫ్యాక్టరీ మేనేజర్ గారికి, ఆఫ్యాక్టరీకార్మికుల సంఘకార్యదర్శిగారికి పంపించుటకు తీర్మానించబడినది.

ప్రధానోపాధ్యాయునికి జెయిలుశిక్ష

గౌహాతి(అస్సాం)ఏప్రిలు౫

సబ్ఖారికిచెందిన హాలధరచక్రవర్తికి భారతదేశరక్షణనిబంధనలలో కొనునియమముక్రింద గౌహతిస్పెషల్ మేజస్ట్రేటుగారు ౬నెలలకఠినకారాగారవాసమును విధించిరి.

జనవరి ౨౬వతేదిన స్వాతంత్ర్యదినమును జరిపి సంయుక్త పటుచర్య-దిపోలీసుస్టేషన్ అధికారమునకులోబడిన భవనపూరములో హైస్కూలు ప్రధానోపాధ్యాయునికిని మరిపామంత్రికిని కోర్టువారు చేచుసంతవరకు శైదుశిక్షభారతదేశరక్షణ నియమాలలో ౨౬వ నియమమునను సరించిశిక్షించబడినది.

(అ-ప్రె)

ఇండియా గతిఏమి?

విల్కీగారిని ప్రాఙ్దేశీయులు అడిగిన ప్రశ్న.

లండను, ఏప్రిలు ౧౦

"వకాపరల్డు" అనుక్రొత్త పుస్తకములో వెండెల్ విల్కీగారు ఇట్లువ్రాసినారు.

"సూయెజ్‌కాలువకు తూర్పున ప్రతిచోటను "ఇండియాసంగతి ఏమి ?" అను ప్రశ్న వేయబడినది. ఆఫ్రికాలోను, మధ్యప్రాచ్యప్రదేశములోను, అరబ్బుదేశాలలోను, చైనాలోను, దూర ప్రాచ్యదేశమునందు అంతటను స్వాతంత్ర్యము అనగా అల్లకల్లోలముజరుగకుండ అయినను ఒక ప్రథమనిర్దిష్ట పద్ధతిప్రకారము వరుసగ కాలనీలవంటి రాజ్యపాలనవ్యవస్థను వదలిపెట్టుట అని అర్థము చేసికొనుచున్నారు. ఒకజాతిప్రజలు ఇంకొకజాతి ప్రజలనుపాలించుట స్వాతంత్ర్యముకాదనునదియు అట్టిపద్ధతిని నిలిపియుంచుటకై మనము పోరాడ వగదనునదియు ప్రపంచమునకంతటికినిచక్కగా తెలిసినవిషయములు. ప్రపంచమునకు అంతములేని యుద్ధమును కలిగించు సామ్రాజ్యకాంక్షను మనము త్రోసివేయవలెను.

* * *

ప్రభుత్వ కార్యదర్శిపై కోర్టుధిక్కారపు ఫిర్యాదు

పాట్నా, ఏప్రిలు ౧౦

జగత్‌నారాయణ్‌లాల్ అనునతడు ఇపుడు నిర్బంధములోనున్నాడు. ఇపుడుఅతనిపక్షమునపాట్నా స్పెషల్ జడ్జిఅగు జేపూరుగారి కోర్టులో ఒకవిజ్ఞప్తి పెట్టుకొనబడినది.

ఇండియాప్రభుత్వపు దేశీయాంగశాఖయొక్క అదనపుకార్యదర్శియగు సర్‌రిచర్డు టోటెన్‌హాం గారిపై కోర్టుధిక్కారమును చేసినందుకై యెందుకుచర్యతీసికొనరాదో కారణమును తెలుపవలసినదని టోటెన్‌హాంగారికి ఒక నోటీసునుపంపించవలసినదని ఆవిజ్ఞప్తి పత్రమందు కోరబడినది. మరియు నారాయణ్‌లాలు పైమోపబడిన ఒక నేరము రుజువైనట్లు నిర్ణయించిన మేజస్ట్రేటు అల్లరిచేయుట అనునేరమునుండి అతనిని విముక్తునిచేసెననియు, ఈ మేజస్ట్రేటు తీర్పుమీద సురాఫాచేయబడెననియు,ఆమురాఫావిచారణలోనుండగా సర్‌రిచర్డు టోటెన్‌హాంగారు "గతసంవత్సరములో జరిగిన అల్లరులకు కాంగ్రెసు బాధ్యత" అను కరపత్రమును ప్రకటించిరనియు, ఆకరపత్రములో జగత్‌నారాయణ్‌లాల్ ఆగష్టు ౧౩వతేదిన పాట్నాప్రదేశములో విధ్వంసమును, లూటీనిచేసిన ఒకగుంపును అందుకు ప్రేరించుటకు స్వయముగా కారకుడయ్యెనని మాత్రమేగాక ఆనేరమునకై అతనికి 3 ఏండ్ల కఠినశిక్ష విధింపబడెనట్లు చెప్పబడెననియు మురాఫావిచారణలోనుండగా ఇట్లుచెప్పుట నారాయణ్‌లాల్‌కు వ్యతిరేకమైన అభిప్రాయమును కలిగించి న్యాయముసరిగా జరుగకుండచేయుటయగుననియు అవిజ్ఞప్తిపత్రములో తెలుపబడినది.

స్పెషల్ జడ్జిగారు పాట్నాజిల్లామేజస్ట్రేటుకు ముందు నోటీసిచ్చినారు, విచారణ ఏప్రిలు ౧౩వతేదిన జరుగును.

ఫ్రాన్సు విపత్కాలంలో పారిపోయిన నాయకులు

ఏప్రిలు ౫వతేదినాడు ఫ్రాన్సుప్రధానసగరమగు పారిసు పరిసరాలు అమెరికనువిమానాలు దాడులనుచేసినవి. ఆదాడి అన్యాయమనుచు పెటెయినుగారు ఏప్రిలు౭వతేదిన రాత్రిబ్రాడ్‌కాస్టు రేడియోలో ఉపన్యసించుచు ఫ్రాన్సుకిపుడునుభవించుచున్న కష్టాలన్నిటికిని ఇపుడువిదేశాలలో పారిపోయియున్న ఫ్రెంచినాయకులుకారకులనిరి. ఫ్రాన్సుయొక్క ఆపత్కాలములో వారలు ఫ్రాన్సునుండిపారిపోయిరనిరి. తాను ఫ్రాన్సునువదలకయుండినని. ఇపుడు ఫ్రెంచియువకులు జర్మనులకు కావలసిన పనులను విధేయతతో చేయవలెనని ప్రబోధించిరి.

రైల్వేస్టేషను విధ్వంసము

మధుర, ఏప్రిలు౬

ఘటురాజపురం రైల్వేస్టేషనువిధ్వంసమునుగురించిన అభియోగములో బుధవారమునాడు దేవకోటసబ్‌డివిజన్ మేజస్ట్రేటుగారు ౧౫మందినిందితులను వదలివేసి, ఐదురికి భారతరక్షణశాస్త్రరీతి "ని వేశ్యపాలక్రింద ను, భారతదేశరక్షణనియమాలక్రింద నను కలిసి ౫ఏండ్లకఠినకారాగారవాసమును, ౬౦ఐ. తప్పుచెప్పులను విధించిరి.

వెఱ్ఱిలోకం

[illegible] ఇది ప్రపంచమునకే అయిపోయింది. [illegible] పిల్లలు లేనివారికి యిచ్చివేస్తారు. [illegible] "దత్తత" అని అంటారు [illegible]

ఇంకొకటి చూడాలి, [illegible]

[illegible]

వెఱ్ఱిలోకం కాదా మరి!

[illegible]

కల్లికోట రాజాగారికి యూరపీయులిచ్చిన గౌరవము

కల్లికోట రాజాగారు [illegible] యూరపీయులు [illegible] లో చేరనీయలేదు. యూరపీయులలో [illegible]

(న్యూస్టేట్స్మన్ అండ్ నేషన్)

[illegible]

వెఱ్ఱి వెంగప్ప

సనాతనుని వధుక్త వివాహము

కాశీలో ప్రసిద్ధుడైన సనాతనప్రముఖు డును, వేదశాస్త్రపారంగతుడును [illegible] శాస్త్రిగారు [illegible] వివాహమాడినారు [illegible] వివాహము.

మద్యపాన విసర్జన ప్రమాణము

[illegible]

పోగవేటి పొంగసు పటుపసుట

కటాక్షి, ఏప్రిలు 8

[illegible]

బ్రిటిష యుద్ధవ్యయము

రోజు ౧కి ఒకకోటి ౩౦ లక్షల పౌనులు

బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభయొక్క [illegible] ప్రతిరోజు [illegible] పౌనులు ఖర్చు అగుచున్నవని.

ఊరేగింపులోనివారి అరెస్టు

కరాచి, ఏప్రిలు౧౩

ఈవారమునుమొక్క [illegible] నవాబుసాహేబు ఊరేగింపులో [illegible] అరెస్టుచేయబడిన నవాబ్ సాహెబుకి [illegible]

రైలుబండికి ౨౦ ఆవుల బలి

మీరట్ కంటోన్మెంటు రైలుస్టేషనుకు [illegible] రైలుబండి [illegible]

నేటిరాత్రి — నేటిరాత్రి

వేలకొలది జనులు ఈ చిత్రమును చూచి ఆనందించుచున్నారు.

రండి...

మన కొండుకు వెనువెంట వేయవలెను

పార్వతీ పరమేశ్వరులయొక్క వివాహమును జాజ్వల్యమానముగా నడచునట్లు చేసి పుణ్యము కట్టుకొందము!

పార్వతీ కల్యాణం

ప్రఖ్యాతిగాంచిన మన [illegible] నటీనటులు

[illegible] | శాంతకుమారి

[illegible]నారాయణప్ప | లక్ష్మీదేవి

మొదలగువారు

టిక్కెట్లు — నేల 0—3—0, గ్యాలరీ 0—5—0, [illegible] 0—8—0, సోఫా 1—0—0.

ఆర్గోసు టూరింగు టాకీసు

పుతిలిబావులి — హైదరాబాద్

[illegible] నిజాంస్టేటు రైల్వే

[illegible] రైలుకారు సర్వీసులు

[illegible] రైలుకారు సర్వీసులలో ప్రయాణము చేయువారు [illegible] రైలుకార్లలో తీసుకొని పోరా దగు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు

అటు ఇటు ఏమి చూస్తారు? నా వంక చూడండి.

TILASMIMATRA

నేను ఎవరినో ఎరుగుదురా?

నేను 'తిలస్మిమాత్రను'

ఏనియోన్నీలో [illegible] కలుగజేయును మాత్ర వేసుకొని [illegible] తగిలితే [illegible] భేదము

20 మాత్రలు 40 మాత్రలు 100 మాత్రలు

0-2-0 0-4-0 0-8-0

250 మాత్రలు1-0-0

[illegible] ఉపయోగించు విధము చూడండి.

తిలస్మిమాత్ర కార్ఖాన

బ్రాహ్మణవాడి-చేరూర్ [illegible] హైదరాబాదు దక్కన్.

జి. రఘునాథ్‌మల్ [illegible]

[illegible]

హానిమాన్

హోమియోపతిక్ దవాఖానా

సాగరుచే [illegible] హైదరాబాదు-దక్కన్.

మావద్ద అన్ని హోమియోపతి మరియు బయోకెమిక్ ఔషధములు అన్ని పోటెన్సీలలో ద్రావకములుగా [illegible] సిద్ధముగా యుండును.

మరియు

[illegible] ఔషధములు [illegible], చిన్నతోలుపెట్టెలు, [illegible], హోమియోపతి మరియు బయోకెమిక్ పుస్తకములు తెలుగులో మావద్ద దొరకును.

Khan and Sons

ఇనాం

సంపూర్ణభక్తవిజయము

పేజీలు 840 — వెల 6-0-0

[illegible] రాజమండ్రి [illegible]

బలము, యౌవనము, తేజస్సు నిచ్చును

ఈశ్వర ఫార్మసీ, పి బి.127. మద్రాసు.

అన్ని మందుల షాపులలో దొరకును.

సిద్ధమకరధ్వజరసాయనము

5000 [illegible]

[illegible]

10 [illegible] 40/ [illegible] 1 [illegible]

డాక్టర్ రత్నం అండ్ సన్సు, మెడికల్ హాలు, [illegible] హైదరాబాదు

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 17 — No 91 | Published on every Monday and Thursday Hyderabad Dn | 19-4-1943

చిన్న సంస్థానాలను పెద్దవాటితో కలుపుట

ప్రజల, సంస్థానాదీశుల ముక్షణ తొలగించుటకై

వైస్రాయిగారి ప్రణాళిక

ప్రజాక్షేమమును కూర్చు సంస్థానాలే నిలువదగు ననుట

(క్రొత్తఢిల్లి, ఏప్రిలు 16)

[illegible]

పాకిస్థాన్‌చే బెదరపనిలేదు

[illegible]

బేగం ఆజాదుగారి అవసానదశ

భర్తనుగురించి కడపటివిచారణ

"అమృతబజారుపత్రిక"లో బేగం ఆజాదుగారి అవసానదశ...

[illegible]

ఎవరో క్రొత్తమనిషి తుపాకులను ప్రేల్చుట

[illegible]

షవబరాము యువరాజుగారు

[illegible]

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

[illegible]

(ఎ. పబ్లిసిటి)

కమ్యూనిస్టునాయకుల అరెస్టు

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.